విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 24, మే 2023

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి

విశాలాంధ్ర - మిడుతూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న లేఅవుట్‌లో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని గృహనిర్మాణ శాఖ డిఈ ప్రభాకర్ అధికారులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని నాగలూటీ సచివాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ ంలో పంచాయతీ కార్యదర్శి,వీఆర్వో,వెల్ఫేర్ అసిస్టెంట్, వాలంటీర్లు అందరూ కలిసి జగనన్న లేఔట్ లో నిర్మించుకుంటున్న లబ్ధిదారుల ఇంటికి వెళ్లి గృహ నిర్మాణాలు పూర్తిచేసే విధంగా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు తనిఖీ

విశాలాంధ్ర - పగిద్యాల : మండల పరిధిలోని ప్రాతకోట గ్రామంలో జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం ఎంపీడీవో వెంకటరమణ తనిఖీ చేశారు. మస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ ఉపాధి పనికిరాని వారి పేర్లను మస్టర్లో అటెండెన్స్ వేస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూలీల సంఖ్యను పెంచాలని, నిర్ణయించిన కొలతలపకారము పనులు చేయించాలని మేటీలకు తెలిపారు. ఏపిఓ మద్దిలేటి, మేటీలు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : కర్నూలు,హైదరాబాదులలో జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన కడప ఎంపి అవినాష్‌రెడ్డి అనుచరు లను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు, టిడిపి,ప్రజా సంఘాల నాయకులు కోరారు. మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం రీసర్వే డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు భాస్కర్‌రెడ్డి,బాలుడు,మహబూబ్ భాష,రవి, శివ,గౌస్ టీడీపీ నాయకులు టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నర్సింహులు,నంద్యాల జిల్లా బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు యాదవ్, గఫార్,బషీర్,టైలర్ అమీర్,శ్యాబుల్, ఇమాం హుసేన్, కసినేని ఓబులేసు,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మిడుతూరు : పత్రికలపైన, జర్నలిస్టులపైన దాడులు చేయడం, హత్యలు చేయడం అత్యంత ఖండనీయమని అవినాష్ రెడ్డి వర్గీయులపైన దాడికి కారణమైన మూలమైన ఎంపీ అవినాష్ రెడ్డిని పదవి నుంచి తప్పించాలని ప్రజాస్వామ్యానికి నాలుగవ స్థంభమైన మీడియాపైన జర్నలిస్టుల పై దాడి చేయడం అంత్యంత హేయమైనా చర్య అంతేకాక వైకాపా నాయకులు బాధ్యత వహిం చాలని నంద్యాల డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గాదె రోషన్న ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మరియు రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో కలర్స్ పార్టీ నాయకులు మీడియా పైన, విలేఖరులపైన దాడి చేయడం సర్వసాధారణ మైందన్నారు. భారత రాజ్యాంగంలో పత్రికలకు మీడియాకు చాల సముచితమైన స్థానం ఉందని ఈ విధంగా దాడి చేయడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. రాజ్యంగ బద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈ విధంగా దాడిచేసి వారి యొక్క కెమెరాలు, వీడియోలు ధ్వంసం చేయడం అనాగరికమైన చర్య అన్నారు. సంఘంలోను సాంఘిక దురన్యాయాలను ఖడిస్తూ, ప్రభుత్వ విధానాలను క్రమపద్ధతిలో నడిపించేందుకు వార్తా పత్రికకు సాటి మరో సాధనం లేదు అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్పందించి బాధ్యులను కఠినంగా శిక్షించాలనిజర్నలిస్టులకు బేషరుతుగా క్షమామణ చెప్పాలని డిటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

జాబ్ మేళాకు స్పందన

విశాలాంధ్ర - శిరివెళ్ళ : మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ లో గల గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యాబుద్ధులే కాదు ఉపాధి అవకాశాలు సైతం కల్పిస్తున్నట్లు మాజీ ఎంపీ గంగుల ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన మంగళవారం హీటిరో డ్రగ్స్, సుజల పైప్స్, ఎస్బిఐ లైఫ్, నవత ట్రాన్స్పోర్ట్, తదితర సంస్థలు కళాశాలలో జాబ్ మేళా నిర్వహించగా ముఖ్య అతిథిగా గంగుల ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. తమ కళాశాలకు చెందిన అర్హత గల విద్యార్థులు 65 మంది అయా సంస్థల్లో సెలెక్ట్ కాగా నియామక పత్రాలు మాజీ ఎంపీ గంగుల ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా పంపిణి చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలియజేశారు. గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతి ఏడాది అడ్మిషన్లు ఎలా ఉంటాయో జాబ్ మేళా కూడా అలాగే వుంటుందన్నారు. తమ కళాశాల నుండి డిగ్రీ పట్టాలు పొంది పై చదువులకు కోసం వెళ్లేవారు,ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగా కొనసాగుతున్న వారికి భవిష్యత్తుకు ఉపాధి చూపించే దిశగా తమ కళాశాల కృషి చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలియజేశారు. జాబ్ మేళా నిర్వహించిన సంస్థల ప్రతినిధులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని, అక్రమ అడ్మిషన్లను అరికట్టాలి

విశాలాంధ్ర - నంద్యాల : ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని, అక్రమ అడ్మిషన్లను అరికట్టాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయుడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నంద్యాల సీపీఐ కార్యాలయంలో జరిగిన ఎఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయుడు, జిల్లాసహాయ కార్యదర్శి ఎర్రిస్వామిలు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యులు రేకుల షెడ్డులో తరగతి గదులు నిర్వహిస్తూ, ఆట స్థలం లేకుండా, పార్కింగ్ లేకుండా, శానిటేషన్ సర్టిఫికెట్ లేకుండా,అర్హత కలిగిన అధ్యాపకులు లేకుండా,ఫైర్ సర్టిఫికెట్ లేకుండా పాఠశాలలు నిర్వహిస్తున్నారని అటువంటి పాఠశాలల యాజమాన్యాలపై నంద్యాల మండల ఎంఇఓ, డిప్యూటీ డిఇఓలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. అంతేకాకుండా ప్రభుత్వం నుండి అనుమతులు రాకముందే ముందస్తు అక్రమ అడ్మిషన్ల కోసం రంగురంగుల కరపత్రాలు వేయించి ఉన్నది లేనట్టుగా, లేనిది ఉన్నట్లుగా చూపిస్తూ విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అక్రమఅడ్మిషన్లు చేస్తున్నటువంటి పాఠశాలలను విద్యాశాఖ అధికారులు స్పందించి సీజ్ చేయాలని లేనిపక్షంలో ఎఐఎస్ఎఫ్ గా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ పట్టణ ఆర్గనైజింగ్ కార్యదర్శి మనోహర్, నాయకులు రవితేజ చరణ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టును బ్లాక్ చేయరాదు

విశాలాంధ్ర - నంద్యాల : ఏ ఒక్క ఉపాధ్యాయ పోస్టును బ్లాక్ చేయరాదని ఎస్‌టియు నాయకులు డిమాండ్ చేశారు. ఎస్టీయు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అజాం బేగ్, కార్యదర్శి మౌలాలి అధ్యర్యంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ప్రస్తుతం నిర్వహించబడుతున్న ఉపాధ్యాయ బదిలీలలో ఏ ఒక్క ఉపాధ్యాయ పోస్టును బ్లాక్ చేయరాదని, అన్ని పోస్టులను అన్ని కేటగిరీల వారీగా ప్రదర్శించాలని ఎస్టియు రాష్ట్ర సహ అధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయ బదిలీల మార్గ దర్శకాలు జీవో నెంబర్ 47లోని అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఈజీఓ 47ఇటీవల విద్యాశాఖమంత్రి ఉపాధ్యాయ సంఘాల చర్చల సందర్భంగా ప్రదర్శించిన విషయాలు, అంగీకరించిన విషయాలలో కొన్ని మార్పులు కనిపిస్తున్నాయని, ముఖ్యంగా కేటగిరీ వారీగా మొదటి, రెండవ, మూడవ కేటగిరిలో 10శాతం వరకు బ్లాక్ చేస్తున్నట్లు మార్గదర్శకాలో ఉన్నదని తెలిపారు. ఇలా 10శాతం వరకు మూడు కేటగిరిలో బ్లాక్ చేస్తే ఉపాధ్యాయుల బదిలీలలో ఆశించిన ఫలితాలు రావని, అదీకాక సింగల్ టీచర్ ఉపాధ్యాయుల బదిలీ అయిన సందర్భంలో నూతన టీచర్ పాఠశాలలో చేరేవరకు రిలీవ్ కాకూడదని ఉన్నదని, దీనివల్ల 100% ఖాళీలు ప్రదర్శిస్తే ఎలాంటి నష్టం జరగదని, అందరికీ తగిన న్యాయం చేసినట్లవుతుందన్నారు. నాయకులు గోపాలకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, సుబ్బయ్య, దేవేందర్ రెడ్డి, నాయక్,బలసుబ్బయ్య,ప్రసాద్,గుర్రప్ప పాల్గొన్నారు.

పట్టాలు పొందిన లబ్ధిదారులు గృహాలను నిర్మించుకొండి

విశాలాంధ్ర - నంద్యాల : నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకం కింద అర్హత కల ప్రతి పేదవాడికి ఇంటి పట్టా మంజూరు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. మంగళవారం టిడ్కో గృహ సముదాయం, కర్నూలు హైవే సమీపంలో 108 ఎకరాల్లోని జగనన్న లేఔట్లో నిరుపేదలకు పట్టాలిచ్చే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, ఆర్డీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నూతనంగా నంద్యాల జిల్లా ఏర్పాట యిన తర్వాత మొట్ట మొదటిసారిగా పెద్ద ఎత్తున 3006మంది నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేస్తున్నామన్నారు. టిడ్కో గృహ సముదాయం, కర్నూలు హైవే సమీపంలో 108ఎకరాల్లోని జగనన్న లేఔట్ ఏర్పాటుకు ఎన్నో సమస్యలను, అడ్డంకులను ఎదుర్కొని చట్టపరంగా కోర్టు కేసుల్లో న్యాయం సాధించి ఇంటి స్థల పట్టాలు మంజూరు చేస్తున్నామన్నారు. నంద్యాల జిల్లాలో ప్రభుత్వ భూములు తక్కువగా ఉన్నాయని విడతల వారీగా అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేస్తామన్నారు. అవసరమైతే భూసేకరణ జరిపి ప్రతి పేదవాడికి నిబంధనల ప్రకారం పంపిణీ చేస్తామన్నారు. పట్టాలు పొందిన అల్లబ్ధిదారులందరూ గృహాలు నిర్మించుకోవాన్నారు. కుందూ నదిపై బ్రిడ్జి ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే శిల్ప రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న లేఔట్ లో 3006మంది నిరుపేదలకు సెంటు స్థలం చొప్పున ప్లాట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. సెంటు 8లక్షల విలువ చేసే ప్లాట్లలో లబ్ధిదారులు గృహాలు నిర్మించుకుంటే జగనన్న కాలనీ ప్రాంతంలో శిల్పా మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయిస్తానన్నారు. దశాబ్దాల కాలం నాటి మెడికల్ కాలేజీ కలను ప్రభుత్వం నెరవేస్తుందన్నారు. ఈ ఏడాది 150 మంది మెడికల్ విద్యార్థులు సీట్లు పొంది విద్యనభ్యసిస్తారన్నారు.

ఉచిత మోకాలు శస్త్ర చికిత్స సేవలు

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలోని ప్రతాప్ థియేటర్ ఎదురుగా గల సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో మోకాలు కీలు శస్త్ర చికిత్స ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ మారుతి కుమార్ తెలిపారు. సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రముఖ ఎముకల వ్యాధి నిపుణులు డాక్టర్ క్రాంతి కిరణ్, హాస్పటల్ పార్టనర్ శ్రీకాంత్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు. మారుతికుమార్ మాట్లాడుతూ కాత్యాయిని మెడికల్స్ సేవా సమితి ఆధ్వర్యంలో వారి సహకారంతో సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో మోకాలు ఆపరేషన్ చేయించుకున్న వారికి ఆపరేషన్ ఉచితంగా నిర్వహిం చడంతో పాటు మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.పేషెంట్ ఇన్స్ట్రుమెంట్ మాత్రమే ఏర్పాటు చేసుకుంటే సరిపోతుందన్నారు. డాక్టర్‌క్రాంతికిరణ్ మాట్లాడుతూ సేవెన్స్ హాస్పిటల్‌లో ఎముకల వ్యాధులకు సంబంధించి ఎలాంటి ఆపరేషన్లనైనా చికిత్సలైనా చేయడం జరుగుతుందని తెలిపారు.

బంగారు షాప్‌లపై అధికారుల మెరుపు దాడి

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : పట్టణంలోని బంగారు దుకాణాలపై మంగళవారం కొలతలు, తూనికల అధికారులు ఒక్కసారిగా మెరుపు దాడులు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం 2వేల రూపాయల నోట్ ను వెనక్కి తీసుకుంటున్న తరుణంలో,ఎక్కువ 2వేల రూపాయల నోట్ కలిగిన వారు అధికంగా బంగారం కొంటున్నారని,ఇదే అదునుగా భావించి, స్వర్ణకారులు ప్రజల దగ్గర నుండి మార్పిడి కి వచ్చిన 2 వేల రూపాయలకు బంగారం ను 5నుండి 10శాతం అధిక ధరకు విక్రయించి,నిలువు దోపిడీకి తెరలేపారని కొద్దీ రోజులు నుండి దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌కు తెర లేపిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా తూనికలు,కొలతల అధికా రులు బంగారు దుకాణాల వ్యాపారాలపై దృష్టి సారించి,తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల సందర్భంలోనే పట్టణంలో ఉన్న 5 బంగారం దుకాణాలపై తనిఖీలు నిర్వహించగా, ముద్రణ సరిగ్గా లేకుండా,1 ఎంజి తూనికల కాటా లేకుండా ఉండే యజమానులపై 55 వేల జరిమానా విధించినట్లు ఆ శాఖ జిల్లా డివిజన్ అధికారి జిలానీ తెలిపారు.స్వర్ణ కారులు ఖచ్చితంగాకాట సరిగ్గా ఉండేటట్లు చూసుకొని, కస్టమర్స్ కు డిస్ప్లే బోర్డ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వం నిర్ణయించిన ధరకే బంగారం విక్రయించాలని,లేని పక్షంలో దుకాణాలను సీజ్ చేస్తామని బంగారు దుకాణాల యజమానులను హెచ్చరించారు. తూనికలు, కొలతల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఖజా హుస్సేన్, పాల్గొన్నారు.

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులు వాలంటీర్లు

విశాలాంధ్ర - మిడుతూరు : ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా వాలంటీర్లు పనిచేస్తున్నారని ఈఓఆర్‌డి ఫక్రుద్దీన్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని దేవనూర్ గ్రామసచివాలయంలో ఉదయం 11 గంటలకు వాలంటీర్లకు వందనం అనే కార్యక్రమం గ్రామ సర్పంచ్, ఈవో ఆర్‌డి, ఎంపిటిసి,కోఆప్షన్‌నెంబర్, వార్డు మెంబర్ల చేతుల మీదుగా వాలం టీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా వాలంటీర్లు బాగా పనిచేస్తున్నారని తెలిపారు. సేవమిత్ర -10మంది వాలంటీర్లకు అందజేశారు.పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

వాలంటీర్లు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులని ఎంపీడీవో కార్యాలయా పరిపాలనాధికారి వి.దశరథ రామయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చింతలపల్లె గ్రామ సచివాలయంలో సాయంత్రం 4గంటలకు వాలంటీర్లకు వందనం అనే కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసి నిత్యం అందుబాటులో ఉంటున్న వజ్ర, సేవరత్న, సేవా మిత్రా అవార్డులను వాలంటీర్లకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం వాలంటీర్లను సన్మానించారు.పంచాయతీ కార్యదర్శి వినయ్, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రతాప్ ,సచివాలయ సిబ్బంది,వాలం టీర్లు తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడు : వాలింటీర్లు ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని , వారి సేవలు అభినందనీయమని ఎంపిపి లాలం రమేష్, ఎంపిడిఓ అమానుల్లా అన్నారు. మండలంలోని వేల్పనూరు గ్రామ సచివాలయం 1, 2 నందు గల వాలింటీర్ల కు సేవా పురస్కార అవార్డులు అందజేశారు.దూదేకుల నబీ రసూల్ కు సేవా వజ్ర అవార్డు రావడంతో రూ.30 వేల రూపాయల తో సత్కరించారు. మిగతా వాలింటీర్లకు సేవా మిత్ర అవార్డులతో పాటు రూ.10 వేల నగదు అందజేసి సత్కరించారు. సర్పంచ్ మొల్ల సర్దార్, ఎంపీటీసీలు జనాభ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, కార్యదర్శి సుంకన్న పాల్గొన్నారు.

నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని స్థానిక జై కిసాన్ పార్క్ మంగళవారం మూడు నాలుగు సచివాలయ పరిధిలోని వాలంటీర్లకు సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మునిసిపల్ కమిషనర్ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి హాజరు కావడం జరిగింది. వాలంటీర్ల సేవలను గుర్తించి సేవా మిత్ర, సేవరత్న, సేవ వజ్రా అవార్డులను కమిషనర్ కిషోర్, చైర్మన్ సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు వారిని సత్కరించడం జరిగింది.కౌన్సిలర్లు మంగళ కృష్ణ, లాలూ ప్రసాద్, చాంద్ బాషా, పట్టణంలోని వాలంటీర్లు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాములపాడు : ప్రభుత్వానికి ప్రజలకు వారధి లాంటి వాళ్ళు గ్రామ వాలంటీర్లని జడ్పిటిసి జ్యోతి రామలింగేశ్వర రెడ్డి తెలిపారు,వాలంటీర్లకు వందనం అనే కార్యక్రమంలో భాగంగా జూటూరు వన్ జూటూరు టు వాలంటీర్లను సన్మాన కార్యక్రమాన్ని తుమ్మలూరు గ్రామ సచివాలయంలో సర్పంచ్ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మండల జడ్పిటిసి జి.జ్యోతి రామలింగేశ్వర రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు పాలనను అందించేందుకు గ్రామాలలో గ్రామ సచివాలయాలు,వాలెంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసిందన్నారు. వాలంటీర్లకు సన్మానించి పురస్కారాలు అందించారు. మండల వైసీపీ నాయకులు రామలింగేశ్వర రెడ్డి తుమ్మలూరు, కరుణాసాగర్ సార్, పంచాయతీసెక్రటరీవుల్లయ్య, సచివాలయసిబ్బంది,గ్రామప్రజలు పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ - బనగానపల్లి : పట్టణంలోనీ భానుముక్కల సర్వే నెంబర్ 151, 152, 153 గల మూడెకరాల ప్రభుత్వ బంజరు భూమి కొందరు నాయకులు ఆక్రమించుకున్నారని వారిపై కట్టిన చర్యలు తీసుకోవాలని బనగానపల్లె తాసిల్దార్ శ్రీనివాస్ గౌడ్‌కు నంద్యాల జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలింగ రాముడు వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంల సర్వే నెంబర్లలో 151, 152, 153కబ్జాదారుల పై కఠిన చర్యలు తీసు కోవాలని ఎమ్మార్వోకి అలాగే పట్టణ ఎస్సైకి కంప్లైంట్ చేయడం జరిగిందని కానీ ఎమ్మార్వోగాని ఎస్సైగానీ ఆ కబ్జాదారుల పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమన్నారు. ఈవిషయంపై ఆర్డిఓకి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని జిల్లా గిరిజన సమైక్య కాలింగ్ రాముడు, సిపిఎం నాయకులు సుబ్బయ్య ఎంఆర్పిసినాయకులు పెద్దమున్నయ్య,ముస్లిం మైనార్టీ నాయకుడు కరిముల్లా,అబ్బాసు,కుల సంఘాలు హెచ్చరించడం జరిగింది.

కౌలు రైతుకు సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : పొలం కౌలుకు తీసుకొని పెట్టుబడి పెట్టీ సాగు చేసుకుంటూ ఉన్న రైతులకు కౌలు కార్డు తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ తెలియజేశారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో కౌలు రైతులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ శాఖ ద్వార రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు లబ్ది పొందేందుకు కౌలు కార్డులు ఎంతగానో దోహదపడతాయన్నారు. రైతు భరోసా, వంట నష్టం, ఎరువుల సబ్సిడీ, వడ్డీ రాయితీ,వంటి పథకాలు కౌలు రైతులకు వర్తించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఎస్సి ఎస్టీ బీసీ సామాజిక వర్గ పొలం లేని రైతులు ప్రతి ఆర్బికేలో ఈ నెల31వరకు కౌలు కార్డులు పొందవచ్చని వ్యవసాయ అధికారి పిలుపునిచ్చారు. ఏయిఒలు, ఎంపీఈఒలు, ఆర్‌బికే సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - అవుకు : మండలంలోని సంఘ పట్నం గ్రామానికి చెందిన ఆకుల రంగమ్మ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బలిజ సంఘం సభ్యులు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. సంఘ పట్నం నుండి తిరుపతి వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై బేతంచర్లకు వెళుచుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆకుల రంగమ్మ మృతి చెందింది. ఈ విషయాన్ని బలిజ సంఘం అధ్యక్షుడు కునుకుంట్ల రమణకు కుటుంబ సభ్యులు తెలియజేయడంతో స్పందించిన కునుకుంట్ల రమణ ఆదేశాలతో సంఘం సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందించారు. గౌరవ అధ్యక్షులు మామిళ్ల సుబ్బన్న, గుర్రాల రామాంజనేయులు, జక్కా మధు, మెడికల్ ప్రసాద్, దొర్నిపాటి వరప్రసాద్, గాజుల కృష్ణ కుమార్, చిన్న కంబగిరి స్వామి, మహేష్, చంద్ర,గురుప్రసాద్, శివ, రవి, ప్రకాష్, నందీశ్వరయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పరివార దేవాలయాల్లో పూజలు

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖశైవక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో లోక కళ్యాణర్థం నిర్వహించే పూజల్లో భాగంగా మంగళవారం నాడు సుబ్రహ్మణ్యస్వామికి నందీశ్వరునికి బయలు వీరభద్ర స్వామికి లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ దేవస్థానం వారు ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ దేవస్థానం వారి సర్కారీ సేవగా ఈ పూజలను దేవతామూర్తులకు ప్రీతికరమైన తిథి వార నక్షత్రపు రోజుల్లో దేవస్థానం వారే నిర్వహించడం జరుగుతుంది.

అవినీతిని నిరూపించండి

విశాలాంధ్ర - బనగానపల్లి : టిడిపి ప్రభుత్వంలో నీరు చెట్టు కార్యక్రమంలో, జి ఎన్ ఎస్ కాలువ, కోయిలకుంట ఆర్టీసీ బస్టాండ్ జరిగిన అవినీతి ఉంటే నిరూపించాలని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సవాల్ విసిరారు. పట్టణంలోని తన నివాసంలో మాట్లాడుతూ లోకేష్ బాబు పాదయాత్ర అడ్డుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించడంతో మా లోకేష్ బాబును రాజకుమారుడు వలె వీధుల గుండా తీసుకుని వెళ్లి యువగళం పాదయాత్రను విజయవంతం చేశానన్నారు.వైసిపి ప్రభుత్వం వచ్చాక నీరు చెట్టు పథకంపై నాలుగుసార్లు విజిలెన్స్ అధికారులు తనిఖీ చేసి అవినీతి జరగలేదని బిల్లులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.కాట్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, నంద్యాల జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు బొబ్బల గోపాల్ రెడ్డి, పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, పట్టణ అధ్యక్షుడు ఖాసింబాబు, పాతపాడు సర్పంచ్ బెడుదల మహేశ్వర్ రెడ్డి,యాగంటి పల్లె ఉప సర్పంచ్ బండి మౌలిశ్వర్ రెడ్డి, కైప రఘునాథ్ రెడ్డి, వార్డ్ నెంబర్ అత్తర్ కలాం, హాజీ, మూలె రామేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలో భాగంగా నందికొట్కూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి మరియు నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు గౌరు వెంకట్ రెడ్డి, ఆదేశాల మేరకు విద్యుత్ సమస్యలపై ఆందోళన చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు పోతుల రఘురామిరెడ్డి మాట్లాడుతూ నందికొట్కూరు నియోజవర్గంలో 133 కేవీ, 32 కేవీ , విద్యుత్ చార్జీలు అప్పు బాదుడే మొత్తం 57 ,188, కోట్లు మరియు టారిఫ్ ల కుదిరింపు స్లాబుల మార్పు పిక్స్ డ్ చార్జీలు అదనపు డిపాజిట్లు రూపంలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు వైసిపి ప్రభుత్వం పెంచిందన్నారు. దీంతో నందికొట్కూరు లోని సబ్ స్టేషన్ దగ్గర నిరసనలు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి కాకరవాడ చిన్నవెంకటస్వామి , జై సూర్య, మద్దిలేటి, మాజీ కౌన్సిలర్ ముత్తు, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి,మండల మరియు పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

మిడుతూరు : ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చింది. అందులో భాగంగానే విద్యుత్ చార్జీల పెంపుపై మండల కేంద్రమైన మిడుతూరులో తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వంపై భగ్గుమన్నారు .నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి మరియు నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు గౌరు వెంకట్ రెడ్డి, ఆదేశాల మేరకు మిడుతూరు మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నియోజకవర్గాలలో 133 కేవీ, 32 కేవీ , విద్యుత్ చార్జీలు అప్పు బాదుడే మొత్తం 57 ,188, కోట్లు మరియు టారిఫ్ ల కుదిరింపు స్లాబుల మార్పు పిక్స్ డ్ చార్జీలు అదనపు డిపాజిట్లు రూపంలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని తెలిపారు. స్థానిక మిడుతూరు సబ్ స్టేషన్ ఏఈ కి వినతి పత్రం ఇచ్చి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సబ్ స్టేషన్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు సుధాకర్ రెడ్డి, వంగల శివరామిరెడ్డి, శేషిరెడ్డి, రమణారెడ్డి, సుధాకర్,ఇద్రస్, సుభాన్, మహేశ్వర్ రెడ్డి,మక్బూల్ బాషా,చాఖర్ వలి, సూఫి సోఫీ సర్వోత్తమ్ రెడ్డి,సాహెబ్, రఫీ, రమణారెడ్డి, రహంతుల్లా, అబ్దుల్లా, వెంకటేశ్వర్లు శివ, సుల్తాన్, చాంద్ బాషా, వెంకటయ్య, డి.ఖాజమియా,లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ రాయలసీమలో వలసల నివారణకు ఉద్యమించాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పశ్చిమ రాయలసీమలో కరువు, వలసలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉద్యమిం చాలని ఆర్‌సిసి పొలిటికల్ ఆర్గనైజర్ రాజన్న పిలుపునిచ్చారు. అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టిన రాయలసీమ వలస కార్మికుల చైతన్య యాత్ర మంగళవారం పెద్దకడబూరు మండలానికి చేరుకుంది. మాట్లాడుతూ రైతుల పరిస్థితి రోజు రోజుకు దిగజారి పోతుందన్నారు. ఇప్పటికీ మన ప్రాంతంలో కరువు, వలసలు ఉన్నాయని, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం అందరం కలిసి ఉద్యమిం చాలన్నారు. దేశంలో కార్పోరేట్ వ్యవస్థ పెరిగి పోతుందని, దీని వల్ల కూడా రైతులకు ధరలలో హెచ్చు తగ్గులు ఉండడం వల్ల రైతులు నష్టపోయి ఆత్మహత్యలు పెరిగి పోతున్నాయి అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా తాగునీటి కోసం ప్రతిరోజు ఎదురు చూడడం దేనికి సంకేతం అన్నారు. ప్రజలు మోసపోవడానికి సిద్ధంగా లేరని ఆదిశగా ప్రజల్ని చైతన్యవంతం చేసేందుకే ఈ యాత్ర చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిసి నాయకులు రవివర్మ, శాంతిరాజు,పీఓ డబ్ల్యూ స్త్రీ విముక్తి నాయకులు సుజ్ఞానమ్మ, మణిరత్న, ఏఐఎఫ్‌టియు నాయకులు గంగన్న, హుస్సేన్, భాష తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు రక్షణ కల్పించండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : వార్తల కవరేజ్ కి ఎలాంటి ఆటంకాలు కలగకుండా జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని ఏపీయూడబ్ల్యూజే నేతలు జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రసాద్‌ను కోరారు. కర్నూలులో విశ్వభారతి ఆసుపత్రి వద్ద జర్నలిస్టులపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ మంగళవారం ఇండియన్ జర్నలిస్టు యూనియన్ ఐజేయూ సభ్యులు జీ. కొండప్ప, కె.నాగరాజు,ఏపీయూడబ్ల్యూజే జిల్లాగౌరవ అధ్యక్షులు ఎన్.వీ. సుబ్బయ్య, జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, జిల్లా కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శులు అవినాష్‌లు జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కడప ఎంపీ అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేస్తారని సమాచారం రావడంతో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లు ఆసుపత్రి వద్దకు వెళ్ళడం జరిగిందన్నారు. అయితే అప్పటికే అక్కడికి చేరుకున్న అవినాష్ రెడ్డి అనుచరులు తమ అన్న తల్లికి బాగాలేక ఆసుపత్రిలో ఉంటే మధ్యలో మీదేందిరా రా.. ఫోటోలు, వీడియోలు తీస్తే చంపేస్తామని బెదిరింపులకు దిగడమే కాక.. దొరికిన వారిని దొరికినట్టు ఎత్తుకెళ్లి పక్కనే ఉన్న హెటల్ లో వేసి షట్టర్లు మూసేసి దారుణంగా కొట్టడం జరిగిందన్నారు. అవినాష్ రెడ్డి అనుచరుల దాడిలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ వెంకటేష్, ఆర్టీవీ వీడియో జర్నలి స్టులు నాగేష్, చంద్ర శేఖర్‌లను, స్టూడియో ఎన్ వీడియో జర్నలిస్టు చాంద్ భాషాను తీవ్రంగా కొట్టడం జరిగిందన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులు కడప జిల్లాకు చెందిన వ్యక్తులు అని, వారి వివరాలు తెలియడం లేదని, దాడి జరిగిన ప్రాంతంలో అనేక సీసీ కెమెరాలు ఉన్నాయని, సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించి సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విశ్వ భారతి ఆసుపత్రి దగ్గర వార్తల కవరేజ్ కు వెళితే దాడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అదేదో నిషేధిత ప్రాంతం అన్నట్లు వ్యవహరిస్తున్నారని, అక్కడున్న ఆకతాయిల ఆట కట్టించి స్వేచ్ఛగా కవరేజ్ చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ విషయం ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి విచారణ జరిపించి దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని, అలాగే జర్నలిస్టుల కవరేజ్ కు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఏపీయూడబ్ల్యూజే నాయకులు కోడుమూరు రాజు, ఉరుకుంద, శశి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పత్తికొండకు రాక

విశాలాంధ్ర - పత్తికొండ : ఈనెల 30న సీఎం జగన్ పత్తికొండకు వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన విలేకరులకు తెలిపారు. మంగళవారం కలెక్టర్ సృజన స్థానిక ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవితో కలిసి సీఎం సభా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ రైతు భరోసా నాలుగో విడత నగదు జమ కార్యక్రమానికి సీఎం హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పత్తికొండ ఆర్డీవో మోహన్ దాస్, తహసిల్దార్ విష్ణు ప్రసాద్, ఎంపీడీవో పార్థ సారథి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వాలంటరీల సేవలకు సేవరత్న పురస్కారం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటరీల సేవలను గుర్తించి సేవమిత్ర, సేవరత్న సేవవజ్ర పురస్కారాలను అందించినట్లు మండల అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి ఎంపీడీవో ఆఫీసు ఆవరణంలో గ్రామ వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి 50 ఇళ్లకు ఒకరిని నియమించి సంక్షేమ పథకాలు అందించే విధంగా వారిని ఏర్పాటు చేసిందన్నారు. మండలంలో మొత్తం 224 మంది వాలంటరీలు ఉండగా 20వేలు చొప్పున సేవా రత్న 5మందికి,10వేలు చొప్పున సేవ మిత్ర 191 మందికి నగదు బహుమతి వచ్చిందన్నారు. వాలంటరీలు గ్రామస్థాయిలో బాధ్యతహితంగా పనిచేయాలని ఆయన సూచించారు. బాధ్యతలు నిర్లక్ష్యం వహిస్తే వాలంటీలను తొలగిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం అందరికీ శాలువలు షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ కుమార్ మార్కెట్ యాడ్ వైస్ ఛైర్మన్ మాధవరావు, క్రిష్ణగిరి ఎంపిటిసి మహాలక్ష్మి ఏపిఎం మహేష్, ఏవో రామస్వామి అమకతాడు బాలు పంచాయతీ కార్యదర్శులు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం రైతుల పక్షపాతి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : వైసీపీ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో ఏ. పి. మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ను వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, రవి చంద్ర రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని కొనియాడారు. మొక్కజొన్న సాగు చేసిన రైతులు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడకూడదని, పండించిన పంటను అమ్ముకోవడానికి రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతుల దగ్గర నుంచి ఏపీ మార్క్ ఫెడ్ సంస్థ వారు క్వింటాళ్లకు 1962 రూపాయల మద్దతు ధరతో మంగళవారం వరకు 350క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు గోపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి, సుందరం పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో హరిజన బొడ్డన్నకు చెందిన గడ్డివాముకు మంగళవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మంటల్లో దగ్ధమయింది. దీంతో 90 వేలు ఆస్తి నష్టం సంభవించింది. రైతు బొడ్డన్న కన్నీరు మున్నీరుగా విలపించారు. రైతు మూడు రోజుల క్రితం ఐదు ఎకరాల వరి గడ్డిని 50 వేల రూపాయలకు, రెండు ఎకరాల వేరుశనగ పొట్టును 25 వేలకు మొత్తం దాదాపు 90 వేల రూపాయలతో కొనుగోలు చేసి గ్రామ శివారుల్లో గడ్డివాము వేసుకొన్నారు. ప్రమాదవశాత్తు మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో నిప్పంటుకొని మంటలు రేగాయి. చుట్టుప్రక్కల వారు అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. గ్రామస్థులు, అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేసేలోగా గడ్డివాము మొత్తం దగ్ధమైంది.మూగజీవుల కోసం కొనుగోలు చేసిన గడ్డివాము దగ్ధం కావడంతో అపారంగా నష్టపోయామని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు బొడ్డన్న డిమాండ్ చేశారు.

రక్తదానం మహాదానం

విశాలాంధ్ర - హొళగుంద : గుంతకల్ హంపయ్య కాలానిలో లెజెండ్ ఉత్తమ ప్రాణదాత సేవ పురస్కర్ కార్యక్రమంలో లెజెండ్ బ్లడ్ ఆర్గనైజషన్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా అనేక సార్లు రక్తదానం చేసిన వారికి సన్మానం చేశారు ఎల్లార్తికి చెందినయస్ కె గిరి 22సార్లు రక్త దానం చేసినందుకు లెజెండ్ ఉత్తమ ప్రాణ దాత సేవ పురస్కర్ అవార్డుతో సన్మానం చేశారు ముఖ్యఅతిగా వచ్చిన గుంతకల్ ఎమ్మెల్యే వెంకట్ రామ రెడ్డి కూతురు మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతి మాట్లాడుతూ సమాజంలో అన్నిధానాల కన్నా రక్త దానం గొప్పది రక్త దానం చేస్తే మనిషికి గుండె నొప్పి క్యానస్సార్ ఇలాంటి వ్యాధులు రావని అన్నారుమనిషి ఆరోగ్యంగా ఉంటారని రక్తదానం గొప్ప మహాదానము అని కొనియాడారు ఈ కార్యక్రమంలో లెజెండ్ బ్లడ్ ఆర్గనైజషన్ సంస్థ సభ్యులు రంజాన్ హనుమంతు రాము, బోనాల ప్రకాష్, తిప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీ మృతి

విశాలాంధ్ర- గూడూరు : మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో సోమవారం ఉపాధి పనుల్లో పాల్గొన్న ఉపాధి కూలీ తెలుగు మద్దమ్మ పని చేస్తూ హఠాత్తుగా కళ్ళు తిరిగి పడిపోవడంతో తోటి కూలీలు ఆమెను చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సోమవారం రాత్రి చికిత్స పొందుతూ కోలుకోలేక ఉపాధి కూలీ మద్దమ్మ మృతి చెందడం జరిగింది.ఈవిషయాన్ని తెలుసుకున్న మండల అధికారులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రావాల్సిన ఎక్స్ గ్రేషియాను పరిహారంను వచ్చేలా ఉన్నతాధికారులకు రిపోర్టులను పంపిస్తామని తెలిపారు.

బదిలీలు పదోన్నతుల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : మే, జూన్ నెలలో జరగబోయే ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు ప్రక్రియను ఎటువంటి నిర్లక్ష్యానికి, అక్రమాలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని కోరుతూ మంగళవారం స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.రంగారెడ్డిని కలసి ఎస్టియు జిల్లా అధ్యక్షుడు యస్. గోకారి సీనియర్ నాయకులు జి.నాగరాజు గోవిందు ,మూర్తుజావలిలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే, జూన్ నెలలో జరగబోయే ఉపాధ్యాయుల బదిలీల పదోన్న తుల ప్రక్రియను ఎటువంటి నిర్లక్ష్యానికి,అక్రమాలకు తావు లేకుండా పారదర్శ కంగా జరపాలని, అన్ని క్యాడర్లలో బదిలీల తర్వాతనే పదోన్నతుల ప్రక్రియను మాన్యువల్ విధానంలో చేపట్టాలని, బదిలీలకు, పదోన్నతులకు సంబంధించిన రిజిష్టర్లను తప్పకుండా నిర్వహించాలన్నారు. వివిధ క్యాడర్ల పదోన్నతులలో రోస్టర్ ఎక్కడికి ఆగిపోయి,ఎక్కడి నుంచి ప్రారంభమవుతుందో తెలియజేయాలన్నారు. బదిలీలు పదోన్నతులకు సంబంధించి ఉపాధ్యాయ సంఘాలతో వెంటనే సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. 2023 పదవ తరగతి పరీక్షా కేంద్రాల నిర్వహణకు సంబంధించి టి .ఏ డి.ఏ బిల్లులను అన్ని పరీక్షా కేంద్రాలకు వెంటనే చెల్లించాలని ,అదేవిధంగా గత సంవత్సరం పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షల కేంద్రాల నిర్వహణ, మూల్యాంకనమునకు సంబంధంచిన మరియు రీకౌంటింగ్,రీవరిఫికేషన్ సంబంధించిన టి.ఏ డి,ఏ బిల్లులు అందరికీ చెల్లించలేదని వాటిని వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - సి.బెళగల్ : విత్తన దుకాణదారులు ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువగా అమ్మినట్లయితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన సి బెలగల్‌లోని నాగసాయి, కిసాన్ మాల్ తదితర విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా దుకాణాల స్టాక్ రిజిస్టర్ లను ఆయన పరిశీలించి దుకాణ యజమానులతో మాట్లాడుతూ ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువ ధరలకు ఎవరైనా అమ్మినట్లయితే అటువంటి వారిపై కఠి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. విత్తన దుకాణాలలో తీసినటువంటి పత్తి విత్తనాలను నమూనాల కొరకు పరీక్షల నిమిత్తం తీయడం జరిగిందని వాటిని గుంటూరు మరియు తిరుపతి అలాగే విశాఖపట్నం ల్యాబ్లకు పంపించడం జరుగుతుందని వ్యవసాయ అధికారి తెలిపారు. అలాగే రైతులు ఎవరైనా ఏ షాపులో విత్తనాలు కొన్న కచ్చితంగా బిల్లు లు తప్పక అడిగి తీసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి తో పాటు వ్యవసాయ సిబ్బంది మరియు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏడు గంటలకు పని ప్రదేశంలో ఉండాలి

విశాలాంధ్ర - సి.బెళగల్ : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులకు వెళ్లి ఉపాధి కూలీలు ఉదయం ఏడు గంటలకల్లా పని ప్రదేశానికి వెళ్లి పనిచేయాలని మండల అభివృద్ధి అధికారి ఏసీ రాముడు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన సి.బెళగల్‌లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ఉపాధి హామీ పని పథకానికి వచ్చి ఉపాధి కూలీలు ఉదయం గంటల కల్లా పని ప్రదేశంలో ఉండి ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారము పనిచేయాలని అలా పనులను చేస్తే ప్రభుత్వం నిర్ణయించిన కూలీ డబ్బులు వస్తాయని ఆయన ఉపాధి కూలీలకు సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల ఉదయాన్నే పని ప్రదేశానికి వెళ్లి ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పని పూర్తి చేసుకుని తొందరగా ఇళ్లకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉపాధి హామీ సిబ్బంది ఉపాధి మేటీలు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర - సి.బెళగల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పనిచేసే సచివాలయం ఉద్యోగు లు సమయపాలన పాటించాలని మండల అభివృద్ధి అధికారి ఏసీ రాముడు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన సి.బెళగల్ లోని సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి సచివాలయంలోని పలు రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు సమయపాలన పాటించి పని నిమిత్తం వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేయాలని అలాగే సచివాలయ ఉద్యోగులు విధినిర్వహణలో సమయపాలన పాటించకుండా అలసత్వం వహిస్తే అటువంటి వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఆయన అలాగేప్రతిరోజు మూడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు ఆ సమస్యలను పూర్తి చేయాలని ఎంపీడీవో వారికి సూచించారు. ఎంపీడీవోతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లోకేష్ నోరు అదుపులో పెట్టుకో

విశాలాంధ్ర - మంత్రాలయం : నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రలో నన్ను విష నాగు అని నా గురించి మాట్లాడటం జరిగింది కదా నోరు అదుపులో పెట్టుకో లేకపోతే ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందని మంత్రాలయం నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటికీ వెళ్లి మూడేళ్ల పాలన లో లబ్ధిదారులకు అందించిన పథకాలను చదివి వినిపించారు. అనంతరం బుక్ లెట్ ను అందజేసి ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి గారు విలువలు, నైతికతతో కూడిన రాజకీయాలు చేస్తున్నారని నీలాగా ఎప్పుడు మాట్లాడే నైజం కాదని నీకు అంతగా దమ్ము, ధైర్యం ఉంటే నా కుమారుడు వై. ప్రదీప్ రెడ్డి చెప్పిన విధంగా రా బరిలో నిలిచే విధంగా సవాల్ ను స్వీకరించు అంతేగాని నోరు ఉంది కదా అని అడ్డదిడ్డంగా మాట్లాడితే ఇబ్బందులు పడతావని హెచ్చరించారు. చంద్రబాబు నాయుడికి ఓటమి భయంతోనే రాష్ట్ర ప్రభుత్వం పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో వైఎస్. జగన్మోహన్ రెడ్డి గారు సభ్యత, విలువతో కూడిన మాట తప్పని మడమ తిప్పని నేత గా రాజకీయాలు చేస్తున్నారని కొనియాడారు. అనంతరం అదే గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ, వార్డు సచివాలయ భవనంను ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా సేవా మిత్ర పురస్కారం అవార్డు లు పంపిణీ చేశారు. అదే గ్రామానికి చెందిన మస్తాన్ వలి అనే వ్యక్తి సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతునికి కుటుంబానికి తక్షణ సాయం కింద రూ 10 వేల రూపాయల నగదు ను ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మిగతా నగదును నామినీ ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ జి. భీమిరెడ్డి అన్న, ఇన్‌చార్జ్ విశ్వనాథ్ రెడ్డి అన్న, సీఐ శ్రీనివాసులు, జడ్పీటీసీ సభ్యురాలు మజ్జిగ గోవిందమ్మ, గురురాజరావు, లక్ష్మయ్య, సర్పంచ్ లు సీతారామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాధ, ఎంపీటీసీ ఈరన్న, మండల స్థాయి అధికారులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి

విశాలాంధ్ర - పత్తికొండ : పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల తిరుపాల్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పత్తికొండ విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ నాలుగు సంవత్సరాల పాలనా కాలంలో విద్యుత్తు చార్జీలను విపరీతంగా పెంచడం జరిగిందని విమర్శించారు. ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని, దీనికి తోడు వేళా పాల లేకుండా విద్యుత్ కోతలు విధించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తక్షణమే పెంచిన విద్యుత్తు చార్జీలను తగ్గించి, విద్యుత్ కోతలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిప్పన్న, కడవల సుధాకర్, శ్రీనివాసులు గౌడ్, చక్కరాళ్ల రాజు, ఈశ్వరప్ప,వాకిటశ్రీనివాసులు,మునినాయుడు, సింగం శ్రీనివాసులు, పాల్గొన్నారు.

గూడూరు : పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలంటూ డిమాండ్ చేస్తూ గూడూరు పట్టణంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి విద్యుత్ సబ్ స్టేషన్ ను ముట్టడించిన టీడీపీ శ్రేణులు. టీడీపీ పట్టణ కన్వీనర్ కడియాల గజేంద్ర గోపాల్ నాయుడు ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా కోడుమూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి ఆకెపోగు ప్రభాకర్ హాజరయ్యారు. ముందుగా విద్యుత్ సబ్ స్టేషన్ ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విద్యుత్ సబ్ స్టేషన్ జేఈకి అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎల్ సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు విజయ రాఘవరెడ్డి, సుందరరాజు,సలీం భాష, నాగప్ప యాదవ్, మన్నన్ భాష, మునగాల గోపాల్, కృష్ణ, కళ్యాణ్ రఘు, చంటి, ఇషాక్, రెహమాన్, అరిఫ్, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయితీ వేరుశనగలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : గ్రామీణ స్థాయి ప్రాంతాలలో ప్రభుత్వం ఇచ్చే రాయితీ వేరుశనగలు అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పాపిరెడ్డి తెలియజేశారు. మంగళవారం లారీల్లో వచ్చిన వేరుశనగలు అన్లోడ్ చేశారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో రైతు పేరు నమోదు కార్యక్రమం ప్రారంభమైందని, రైతు వెంట పట్టాదార్ పాసు పుస్తకం,ఆధార్ కార్డ్,మొబైల్ తీసుకువెళ్లి పేరు నమోదు చేసుకోవాలన్నారు. కింటం వేరుశనగ విత్తనాలు ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ. 9300లు కాగా ప్రభుత్వం రూ.3720 రాయితీ కల్పిస్తూ రైతు చెల్లించాల్సిన వాటా ధర రూ,,5580లు నిర్ణయించడం జరిగింది. ఎకరాకు ఒకటి చొప్పున గరిష్టంగా మూడు బస్తాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఒక్కో బస్తా 30కేజీలు ఉంటుందని, రాయితీ పోను రూ.1674 రైతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మండలానికి 1205 క్వింటాలు, వేరుశనగ,135 కందులు, 12 కింటాల్లు జీలుగా విత్తనాలు అలాట్మెంట్ రావడం జరిగిం దని రైతుల అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలలో వేరుశనగ విత్తనాలు అవసరమైన రైతుల పేర్లను నమోదు చేయడం జరుగుతుందని విజ్ఞప్తి చేశారు.

31న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - హొళగుంద : మండల సర్వసభ్య సమావేశం ఈనెల 31న ఎంపీపీ తంబాకు నూర్జహాన్ బిఅధ్యక్షతనలో జరుగు తుందని ఎండిఓ దాసనాయక్ మంగళవారం తెలిపారు సమావేశంలో త్రాగునీరు విద్యుత్ ప్రజారోగ్యం రోడ్లు రవాణా ఉపాధి రెవెన్యూ తో పాటు ప్రజా సమస్యలపై చర్చ జరుగుతుందని అన్నారు. మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు జడ్పిటిసి సభ్యులు మండల కో ఆప్షన్ సభ్యులు గ్రామ సర్పంచులు సంబంధిత శాఖల అధికారులు తప్పకుండా సమావేశానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు మండల సర్వసభ్య సమావేశం ఉదయం 11గంటలకు ఎండిఓకార్యాలయంలో జరుగుతుందని అన్నారు.

ప్రమాదకరంగా ఉన్న ఎల్ఎల్‌సి ఫుట్ బ్రిడ్జ్

విశాలాంధ్ర - హొళగుంద : వందవాగలి వద్ద ప్రవహించే ఎల్ఎల్‌సి కాలువపై ఏర్పాటు చేసినా ఫుట్ బ్రిడ్జ్ ప్రమాదకంగా మారిందని ప్రజలు మంగళవారం ఆరోపించారు. కాల్వ అవతలి, ఇవతల వైపు వెళ్లడానికి ఏర్పాటు చేసిన ఫుట్ బ్రిడ్జి ఇనుప గడ్డీలు తొలగిపోవడం వల్ల ఏ క్షణాన ఏమి జరుగుతుందో తెలియకుండా ఉన్నదని ప్రజలు వాపోయారు. ప్రమాదవశాత్తు కాలువల పడిపోతే మరణమే గతి అని ఫుట్ బ్రిడ్జ్ వల్ల రైతులు పొలాలకు వెళతారని పొలం పనులతో పాటు ఎరువులు, మందులు తీసుకువెళ్తారని దీనివల్ల ఎంతో ఉపయోగం ఉన్నదని అందుకోసం సంబంధిత అధికారులు ఫుట్ బ్రిడ్జికి మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు. ఇనుప కడ్డీలు తొలగిపోయి వంగిపోయాయని దీనివల్ల ప్రమాదం జరుగుతుందని విద్యావంత యువకులు తెలిపారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వెంటనేబ్రిడ్జికి మరమ్మతు చేయాలని విజ్ఞప్తి చేశారు.

జన సంక్షేమానికి పెద్ద పీట

విశాలాంధ్ర - పత్తికొండ : జన సంక్షేమానికి ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద పీట వేశారని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. మంగళవారం మండలంలోని హెూసూర్ గ్రామ సచివాలయం-2 పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 95శాతం అమలు చేశారని, అందుకే ప్రతి గడపకు గర్వంగా వెళుతున్నామని తెలిపారు. అర్హత కలిగి ఉండి సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగప్ప, ఎంపీపీ నారాయణ దాస్, మండల కన్వీనర్ కారంనాగరాజు,నాయకులు మోహన్ కృష్ణ, బనగాని శ్రీనివాసులు, చంద్రశేఖర్ రెడ్డి, నెట్టేకల్ పాల్గొన్నారు.

అంధకారంలో హొళగుంద

విశాలాంధ్ర - హొళగుంద : ఆలూరు ప్రాంతంలో కురిసిన వర్షం విపరీతంగా వేచిన భారీగాలికి విద్యుత్ స్తంభాలు నెలకొరకడంతో విద్యుత్ అంతరాయం కలిగింది సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 11గంటల వరకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో హొళగుంద మండలం ప్రజలు అందాకారంలో కాలం గడిపారు. ఎండకు తట్టుకోలేక ప్రజలు ఫ్యాన్లు ఏసి కూలర్ల వద్ద సేద తీసుకోవడానికి విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. తాగునీటికి ఇబ్బంది ఏర్పడిందని ప్రజలు సహకరించాలంటూ గ్రామ సర్పంచ్ రంగమ్మ గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. విద్యుత్తు లేక దోమల బెడద అధికమైందని దీనివల్ల పిల్లల ఆరోగ్యం క్షీణించిందని ప్రజలు ఆరోపించారు.విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ ఓబులమ్మ మాట్లాడుతూ విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా రాత్రి వేళలో కష్టపడి పనిచేశామని ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సక్రమంగా అందించడానికి అన్నివేళలా అందుబాటులో ఉన్నామని అన్నారు. ప్రకృతి సహకరిస్తే తప్ప ఏమి చేయలేము అని అన్నారు.